**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.01.2019.**

**సంక్రాంతి సంబరాలలో భాగంగా కోడి పందేలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై విజయవాడ పోలీసుల భారీ దాడులు**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని న్యాయస్థానాలు ఇచ్చిన మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని కత్తులు కట్టి కోడి పందేలు ఆడేవారు/ఆడించే వారి మీద, కత్తులు కట్టే వారి మీద మరియు బెట్టింగ్‌పై పేకాట, కోతముక్క తదితర జూదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేకంగా అదనపు పోలీసు బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఉత్సాహంగా, ఆనందంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా సౌకర్యవంతంగా చట్టాన్ని అనుసరించి జరుపుకునేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటూ అదే క్రమంలో కోడి పందేలు మరియు పేకాట తదితర జూదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో నిఘాను పెంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ది.01.01.2019 నుండి ఈ రోజు అనగా ది.16.01.2019 వరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో చట్టవ్యతిరేకంగా కత్తులు కట్టి కోళ్ళ పందేలు ఆడించే/ఆడే మరియు పాత నేరస్థులు మొత్తం 390 మందిని బైడోవర్ చేయగా, కోళ్ళ పందేలు ఆడించే/ఆడుతూ పట్టుబడ్డ మొత్తం 420 వ్యక్తులపై కేసులు నమోదు చేసి, 225 కోళ్ళను, రూ.2,96,335/- నగదు మరియు కోళ్ళకు కట్టే కత్తులను మొత్తం 300 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అలాగే టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టి పేకాట, కోతముక్క తదితర ఆటలు నిర్వహిస్తూ పట్టుబడిన మొత్తం 115 మందిపై 10 కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి రూ.12,36,430/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. గత ఏడాది నమోదైన కేసుల కంటే ఈ ఏడాది అత్యధికమైన కేసుల్లో భారీగా నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

న్యాయస్థానాలు ఇచ్చిన మార్గదర్శకాలు మరియు చట్టాన్ని ఉల్లంఘించి కోడి పందేలు ఆడేవారు/ఆడించే వారిపై, కోళ్ళకు కత్తులు కట్టి పట్టుబడిన వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేయడం జరుగుతుంది. అలాగే బెట్టింగ్‌కట్టి పేకాట, కోతముక్క తదితర ఆడేవారు/ఆడించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు.

కావున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్‌కు భంగం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ వేడుకలను సంతోషంగా జరుపుకోవడానికి నగర పోలీసులు సహకరిస్తారని తెలియజేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించి పోలీసులు కఠిన చర్యలు చేపట్టే పరిస్థితి తీసుకురావద్దని, శాంతి భద్రతలు కాపాడంలో నగర ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

ఈ సందర్భంగా విజయవాడ నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకున్న నగర ప్రజలకు పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అభినందనలు తెల్పడం జరిగింది.

-- xx --